

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన సర్పంచ్ పనుగట్ల శ్రీనివాస్ గౌడ్

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

జగదేవపూర్ మేజర్ గ్రామానికి చెందిన మంద పెంటయ్య ఆదివారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ పనుగట్ల శ్రీనివాస్ గౌడ్,ఉప సర్పంచ్ మచ్చ గణేష్,వార్డు సభ్యులు బచ్చలి భాస్కర్, ఇస్మాయిల్,బత్తిని శ్రీనివాస్,స్థానిక గ్రామ బి అర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు బుద్ధ నాగరాజు,మాజీ ఎంపిటిసి కవిత శ్రీనివాస్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. వారి వెంట మండల బి అర్ ఎస్ పార్టీ యూత్ విభాగం అధ్యక్షులు బాలకృష్ణ , బాలయ్య, కరుణాకర్ తదితరులు ఉన్నారు.



## ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చితున్న సర్పంచ్ పనుగట్ల శ్రీనివాస్ గౌడ్

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

జగదేవపూర్ మండల కేంద్రంలో సర్పంచ్ పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ నూతన పాలక వర్గం ఆధ్వర్యంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గ్రామ ప్రజలకు కోతుల నుంచి విముక్తి కలిపించలనే ఉదేశ్యం తో కోతులు పట్టించడం జరుగుతుందనీ అన్నారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ మచ్చ గణేష్ నూతన పాలక వర్గం బత్తిని శ్రీనివాస్ డప్పు సాయి బచ్చలి భాస్కర్ దాచారం కనకయ్య కొత్త శ్రీనివాస్ రెడ్డి పనుగట్ల వంశీ గౌడ్ కొంపల్లి మహేష్ దండే భాస్కర్ ఎండీ అలీమ్ బాల్ నర్సయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబ సభ్యులకు రూ.5000/ ఆర్థిక సహాయం అందజేసిన ఇమ్మడి శివ లక్ష్మి

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

జగదేవపూర్ మేజర్ గ్రామానికి చెందిన మంద పెంటయ్య ఆదివారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న ఇమ్మడి శివలక్ష్మి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తధానంతరం వారి కుటుంబానికి రూ.5000/ ఆర్థిక సహాయం అందజేశారు. వారి వెంట కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు నర్సింహారెడ్డి, బంగ్లా శ్రీనివాస్ రెడ్డి, కొంపల్లి కరుణాకర్, దయాకర్ రెడ్డి, అమర రాము, అజిస్, ఆంజనేయులు, దండే వెంకట్, పెద్దమ్మల మల్లేశం, వీరా ముష్టి వెంకటేష్, ఎర్ర సత్యం, పాములపర్తి నర్సింలు, రాగుల శ్రీకాంత్, ఇప్ప రమేష్, మంద మహేష్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# తెలంగాణ రాజ్యాధికార పార్టీ మండల కమిటీ ఎన్నిక

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**




బీసీల రాజ్యాధికారం, సంక్షేమం లక్ష్యంగా పనిచేయాలనీ తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు తుప్పతి బిక్షపతి కురుమ అన్నారు.తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు ఆదివారం రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు తుప్పతి బిక్షపతి కురుమ ,జిల్లా ఉప అధ్యక్షులు నర్సింగ్ ఆధ్వర్యంలో జగదేవపూర్ మండల నూతన రాజ్యాధికార పార్టీ కమిటీ ఏర్పాటు చేశారు. రాజ్యాధికార పార్టీ మండల అధ్యక్షులు గడ్డం సురేందర్ ఉపాధ్యక్షుడు రాచకొండ హరీష్ ప్రధాన కార్యదర్శి బరిగే భాస్కర్ వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్టల లక్ష్మణ్ అధికార ప్రతినిధిబొందుగుల సురేష్ టౌన్ ఇంచార్జ్ రోషిని నరేందర్ సహాయ జనరల్ సెక్రెటరీ: నరసొల్ల శ్రీనివాస్ సహాయ కార్యదర్శి గొల్లపల్లి కరుణాకర్ యూత్ ప్రెసిడెంట్ కుడారపు సతీష్ కోశాధికారి గంట యాదగిరి సోషల్ మీడియా ఇన్చార్జిగా: బరిగే క్రాంతి కుమార్ రాచకొండ శ్రీకాంత్ నర్ర రాజు కార్యవర్గ సభ్యులు: పండగ శ్రీనివాస్ మర్కుక్ యాదగిరి ఏలూరి దేవయ్య ఆరు ముళ్ల నరేష్ గుండ్ర ఉప్పలయ్య వీరందరిని నియమించడం జరిగిందనీ అన్నారు.



## వర్ధరాజుల స్వామి ఆలయం లక్ష్మీ నారాయణ హావనం, లక్ష్యపుష్పార్చన కార్యక్రమం

- **ప్రత్యేక పూజలో పాల్గొన్న మెదక్ కాంటెస్ట్ కండిడేట్ నీలం మధు**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి:**

మార్కుక్ మండలం వరదరాజ్ పూర్ గ్రామంలో వరదరాజు స్వామి ఆలయంలో జరుగుతున్న లక్ష్మీ నారాయణ హావనం, లక్ష్యపుష్పార్చన కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేశిరెడ్డి రవీందర్ రెడ్డి బత్తిని మల్లేం గ్రామ సర్పంచ్ కిష్టయ్య ఇతర గ్రామాల సర్పంచులుమాజీ ఎంపీటీసీ లు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబ సభ్యులకు రూ. 12వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేత

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

జగదేవపూర్ మండలం లోని అలిరాజపేట గ్రామానికి చెందిన వీరంతల బాలరాజమ్మ మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబానికి 12 వేల రూపాయలు 50 కిలోల సన్న బియ్యం అందజేశారు.వారి వెంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొగిలి చంద్రశేఖర్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ రమేష్ కాంగ్రెస్ కార్యకర్తలు మొగిలి రజిని , రాచమల్ల సంతోష్, మద్దూర్ రమేష్, బండి యాదగిరి ,తొగరీ రాములు ,మల్కాపేట వినయ్ ,తొగరి రమేష్, పబ్బోజి బ్రహ్మచారి, వజ్రోజి వెంకట్ చారి తదితరులు ఉన్నారు.



## వయోభారంతో వృద్ధురాలు మృతి

- **మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్ రాచమల్ల ఎల్లేష్ పలువురు బిఆర్ఎస్ నాయకులు**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

జగదేవ్ పూర్ మండల పరిధిలోని అలిరాజపేట గ్రామానికి చెందిన వడ్ల బాలరాజమ్మ వయోభారంతో శనివారం సాయంత్రం మృతి చెందింది. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ రాచమల్ల ఎల్లేష్ తోపాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం సర్పంచ్ ఎల్లేష్ రూ. 5000/ రూపాయలు ఆర్థిక సహాయం అందజేయగా బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగుల సత్తిరెడ్డి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎల్లేష్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద కుటుంబాలను ఆదుకోవడం కోసం మనతావాదులు ముందుకు రావాలని కోరారు. గ్రామంలో ఎలాంటి రాజకీయ విభేదాలకు పోకుండా సామాజిక స్పృహతో స్పందించి ప్రతి ఒక్కరూ చేయూతనందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోలు వార్డు సభ్యులు వెంకటయ్య శ్రీను నర్సింలు మల్లేష్ జోజప్ప మహేష్ తిరుపతి బిఆర్ఎస్ నాయకులు బాపురెడ్డి సురేష్ సత్తిరెడ్డి మల్లేష్ బాలస్వామి శ్రీనివాస్ రెడ్డి సత్యం నారాయణ కృష్ణ బాల్ నరసింహ మంగలి రాజు తదితరులు పాల్గొన్నారు.





## ఒక్క ఏడాదిలో మున్ననూరు గ్రామాన్ని జిల్లాకే ఆదర్శంగా తీర్చిదిద్దుదాం.

- **పాఠశాల అభివృద్ధికి కోటి మంజూరుకు హామీ.**
- **మార్నింగ్ వాక్ లో ఎమ్మెల్యే మేఘారెడ్డి.**

**వనపర్తి ప్రతినిధి జనవరి 11(సిద్దిపేట పవర్):**

వనపర్తి నియోజకవర్గంలోని మున్ననూరు గ్రామాన్ని ఒక్క ఏడాదిలోనే జిల్లాలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుదామని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. ఆదివారం మార్నింగ్ వాక్ లో భాగంగా మున్ననూర్ గ్రామాన్ని సందర్శించి స్థానిక నాయకులతో కలిసి పలు వీధులలో పర్యటించారు. ఇందిరమ్మ పథకంలో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న ఇండ్లను పరిశీలించారు. సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసినా వేయకపోయినా అందరూ తన తనవారేనని చెప్పారు. గ్రామంలో విద్యాభివృద్ధికి మొదటి ప్రాధాన్యం ఇస్తానని ప్రతి ఒక్కరూ పాఠశాలను బలోపేతం చేసుకునేందుకు కృషి చేయాలని కోరారు. గ్రామ పాఠశాల అభివృద్ధికి తన వంతుగా కోటి మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. గ్రామపంచాయతీకి పక్కా భవనం, సిసి రోడ్లు, మురుగు కాలువలు, విద్యుత్ సమస్యల పరిష్కారం, తాగునీటి సమస్య, ఏదుట్ల, కాసిం నగర్ గ్రామాలకు రోడ్ల నిర్మాణం, శివాలయంలో కళ్యాణం మండపం, గ్రామానికి రవాణా సౌకర్యం, ఆర్టీసీ బస్సుల పునరుద్ధరణ, ఆరుకులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు, మహిళా సంఘం బిల్డింగ్ ఏర్పాటు, కుల సంఘాలన్నింటికీ సామూహిక భవనాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మమత మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు స్వరూప, నాయకులు సత్య శీలా రెడ్డి, సత్యం, వీరమల్లు, శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

